క్లుప్తంగా...

మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలి



మొక్కను నాటుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా అంబేడ్కర్ భవన్‌లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు పర్నాటీ వెంకట్ ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కామాంధుడి రిమాండ్



సుధాకర్

కుషాయిగూడ: పది సంవత్సరాల చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కామాంధుడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ షఫీ తెలిపారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో పది సంవత్సరాల చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఘటన విదితమే. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు గొల్లూరి సుధాకర్ అలియాస్ సురేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఐస్‌క్రీమ్ పార్లర్‌లో చోరీ చేసిన చిన్నారి

రామంతాపూర్: రామంతాపూర్ ఆర్టీసీ కాలనీ మీ సేవ కేంద్రం వద్ద ఉన్న అరుణ్ ఐస్‌క్రీమ్ పార్లర్‌లో గురువారం రాత్రి యజమాని దృష్టి మరల్చి క్యాష్ బాక్స్‌లోని డబ్బులను ఓ చిన్నారి కొట్టేసిన ఘటన చోటు చేసుకుంది. పార్లర్ యజమాని వివరాల ప్రకారం.. ఓ మహిళ ఐదేళ్ల వయసున్న బాలికతో పార్లర్ లోపలికి వచ్చి ఐస్‌క్రీమ్ తీసుకుంటున్నట్లు యజమాని దృష్టి మరల్చింది. ఈ సమయంలోనే వెనుక నుంచి వచ్చిన బాలిక క్యాష్ బాక్స్‌లోని రూ.30 వేలను తన వెంట తెచ్చుకున్న బ్యాగులో తీసుకొని వెళ్లింది. ఈ ఘటన పార్లర్‌లోని సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఈ విషయాన్ని ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు యజమాని తెలిపారు.

దివ్యాంగుల వివాహ పరిచయ వేదిక

బోడుప్పల్: కల్యాణమస్తు, ద సేవియర్ చారిటీ వారి ఆధ్వర్యంలో 23వ తేదీన దివ్యాంగుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. సరైన భాగస్వామిని ఎన్నుకుని వైవాహిక జీవితంలో స్థిరపడాలనుకునే ఆసక్తి గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోడుప్పల్ ఎస్‌బీఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10గంటల నుంచి జరుగుతుంది. పరిచయ వేదికకు హాజరయ్యే వ్యక్తులు తప్పని సరిగా దివ్యాంగుల సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఫుల్‌సైజ్ ఫొటో తీసుకుని రావాలని కోరారు. సమాచారం కోసం ఫోన్: 91826 52597, 93981 6391.

జన్మదిన శుభాకాంక్షలు



పద్మారెడ్డికి పూల మొక్కను ఇస్తున్న శరత్‌చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయనకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, స్థానిక కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు శ్రామిక రత్న అవార్డులు



అల్వాల్: అల్వాల్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే నలుగురు కార్మికులను కేత్రీఆర్ ఫౌండేషన్ తరఫున శ్రామిక రత్న అవార్డును అల్వాల్‌లోని సాయిగార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం న్యాయవాది కే.రామ్ రతన్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఏఎంహెచ్‌ఓ మంజుల, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడ చౌరస్తాలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నేతలు



ఉప్పల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి, మేకల శివారెడ్డి తదితరులు



బోడుప్పల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి



కుషాయిగూడలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

రాజ్యాంగ నిర్మాతకు.. జన నీరాజనం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పెద్దఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒకటి రెండ్రోజుల ముందుగానే చౌరస్తాల్లో అంబేడ్కర్ విగ్రహాల వద్ద పూలతో అలంకరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీల సంఘాల వారు అధిక సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. మహనీయుడి సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.



అల్వాల్‌లో నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



ఓల్డ్ అల్వాల్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్లు



రామంతాపూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి



కాప్రా గాంధీనగర్‌లో..



బోడుప్పల్: అంబేడ్కర్‌కు పూలమాలలు వేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ నాయకులు



గౌతంనగర్ డివిజన్ జేఎల్‌ఎస్‌నగర్‌లో అన్నదానం



మల్లాపూర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



రామంతాపూర్ మాదిగ సేవా సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి



కుషాయిగూడ: రెడ్డికాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



కుషాయిగూడ: హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



ఉప్పల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు అశోక్ తదితరులు



పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తదితరులు



మల్కాజిగిరిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



నాచారంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

‘అక్షర’లో నైట్‌క్యాంప్

కుషాయిగూడ: కుషాయిగూడ అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం రాత్రి విద్యార్థులు, ఉపాధ్యాయుల నైట్‌క్యాంప్ నిర్వహించారు. పుస్తకాలు, ఇళ్లు, తల్లిదండ్రులకు దూరంగా ఒకరోజు రాత్రి స్వేచ్ఛగా గడిపేలా ఉండటమే ఈ నైట్‌క్యాంప్ ఉద్దేశ్యమని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడలు, సంగీత, సాహిత్య కార్యక్రమాలతో నైట్ క్యాంప్‌ను ఉర్రూతలూగించారు. మిత్రులు, ఉపాధ్యాయులతో కలిసి రాత్రి భోజనం, కలిసి నిద్రపోవడం విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని ఇస్తాయని పాఠశాల సీఈఓ మదన్‌మోహన్‌రావు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కను ప్రియా వాహి, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



బీసీల సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

అల్వాల్: బీసీల సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని మోదీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ విభాగం ఇన్‌చార్జి, బీహార్‌కు చెందిన ఎమ్మెల్యే అరుణ్‌శంకర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నేరెడ్‌మెట్‌లో రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, సునీతాయాదవ్, నాయకులు ఆర్‌.కె.శ్రీనివాస్, వాశంశెట్టి శ్రీనివాస్, సంజయ్, మంగేష్, సదానంద్‌గౌడ్, కరణ్, లక్ష్మణ్‌గౌడ్, రీతు, సంతోష్, వినయ్, విఠోబా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అరుణ్ శంకర్ ప్రసాద్

బీజేపీ మేడ్చల్ జిల్లా ఓబీసీ నాయీబ్రాహ్మణ సెల్ కన్వీనర్‌గా శివప్రసాద్



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్‌గా శివప్రసాద్‌కు రాష్ట్ర కన్వీనర్ పీ.వికాస్ నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర కన్వీనర్ వికాస్‌కు, పీర్జాదిగూడ నగర నాయకులకు శివప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

అలరిస్తున్న ఫారెస్ట్ సిటీ ఎగ్జిబిషన్



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లి–చెంగిచెర్ల ఎక్స్ రోడ్డులోని ఏవీ మైదానంలో భారీ సెట్టింగ్‌లు, రంగురంగుల విద్యుత్ కాంతులతో జిగేల్‌మనిపిస్తున్న ఎగ్జిబిషన్‌కు పెద్దసంఖ్యలో సందర్శకులు హాజరవుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు. శని, ఆదివారాలు వీకెండ్‌లో సందర్శకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు నూర్ మహ్మద్ తెలిపారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఉప్పల్: బీజేవైఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉప్పల్ సాయిబాబా కాలనీల్లో ×సేవా సామాజిక న్యాయ× వారోత్సవాల్లో భాగంగా యువమోర్చా మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రెవెల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మేఘా హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి మాజీ శాసన సభ్యుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గం పరిధిలో అన్ని బస్తీల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రావుల బాలకృష్ణ, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, కొల్లు బాలరాజ్, పంజాల శ్రావణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోప్రెషర్ లేకుండా చర్యలు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో తాగునీటి సరఫరాలో లోప్రెషర్ లేకుండా అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. నాచారం రాంరెడ్డినగర్ కాలనీలో కొద్ది రోజులుగా లోప్రెషర్ సమస్యతో ఇబ్బందులు పడుతుండగా కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో బాబానగర్ నుంచి ఎర్రకుంట వెళ్తున్న పైప్‌లైన్ నుంచి రాంరెడ్డినగర్‌కు కొత్తగా ఫీడర్‌ను ఏర్పాటు చేశారు. ఫీడర్ వాల్‌ను శుక్రవారం స్వయంగా ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పోగుల రమణారెడ్డి, రాంరెడ్డి, అప్పారావు, ప్రకాష్‌గౌడ్, నరసింహ, బుచ్చన్న, చంద్రశేఖర్, లైన్‌మెన్ బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నీటి ఫీడర్ వాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్